ద్రావిడ భాషా సంస్కృతుల పరిశోధన, పరిరక్షణలే లక్ష్యంగా ద్రావిడ విశ్వవిద్యాలయం అవతరించింది. మూడు రాష్ట్రాల కూడలియైన కుప్పం, శ్రీనివాసవనంలో 1091 ఎకరాల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, 1997 చట్టం ప్రకారం స్థాపితమైంది. కుప్పం త్రిభాష సంగమస్థలి కావడం వలన బోధనకు, పరిశోధనకు మిక్కిలి అనువైన ప్రదేశంగా అలరారుతున్నది. ద్రావిడ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, ప్రచురణలతో ద్రావిడ సంస్కృతీ పరిరక్షణ పథంలో నడుస్తున్నది. సముద్రమట్టానికి కొన్ని వందల అడుగుల ఎత్తులో ఉన్నందువల్ల ఇక్కడి వాతావరణం చల్లగాను, ఆహ్లాదకరంగాను, ప్రశాంతంగాను ఉంటుంది. అతి ప్రాచీనమైన, సుసంపన్నమైన ద్రావిడ భాషా సంస్కృతుల అభివృద్ధికి ప్రత్యేకంగా నెలకొల్పినదే ద్రావిడ విశ్వవిద్యాలయం. కుప్పం, చెన్నై-బెంగళూరు రైలు మార్గంలో ఉన్నందున కుప్పంకు బెంగళూరు నుండి, చెన్నై నుండి విరివిగా రైలు సౌకర్యం ఉంది. అంతేకాక కుప్పంకు తిరుపతి నుండి రైలు, బస్సు సౌకర్యం కూడా ఉంది.

### ప్రచురణలు & విస్తరణ సేవల కేంద్రం:

భాషా సమైక్యతా వికాసానికి విశ్వవిద్యాలయం చేపట్టిన కార్యక్రమాలలో ప్రధానమైనది ప్రచురణ, అనువాద కార్యక్రమాలు. ప్రతిభాషలోని ప్రముఖమైన రచనలన్నిటిని ప్రత్యేకంగా వెలువరించడంతో పాటు వాటిని ఇతర భాషీయులకు అనువాద రూపేణ పరిచయం చెయ్యటానికి ఈ విశ్వవిద్యాలయం ఒక బృహత్ప్రణాళికను ప్రారంభించింది. అందులో భాగంగా ప్రచురణలు & విస్తరణ సేవల కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా ప్రచురణలు, అనువాద కార్యక్రమాలను మొదలు పెట్టింది. ఈ ప్రచురణల కేంద్రం ద్వారా ఐదు ద్రావిడ భాషలతో పాటు ఆంగ్లంలో ఉత్తమ గ్రంథాలను వెలువరించిన ఘనత ఈ విశ్వవిద్యాలయానిదే.

### సదస్సు ఆవశ్యకత:

ప్రాచీన తెలుగు సాహిత్యం వెయ్యేళ్ళ పూర్వం నుండీ ఉంది. ముఖ్యంగా ప్రాచీన ఆధునిక సాహిత్య శాఖలు విస్తృతమైనవి. తెలుగు సాహిత్య మహావృక్షానికి రెండు శాఖలుగా ప్రాచీన, ఆధునిక సాహిత్యాలు విస్తరించాయి. ప్రాచీన సాహిత్యం ఊడలు దిగి ఉన్న సందర్భంలో ఆధునిక సాహిత్యం ప్రారంభమైంది. ప్రాచీన ఆధునిక శాఖలు రెండూ వివిధ ప్రక్రియా విస్తృతిలో ఉపశాఖలుగా విస్తరించాయి. కావ్య ప్రసూనాలతో అలరారుతున్నాయి.

తెలుగు సాహిత్యంలో భారతీయ విద్యా వ్యవస్థకు సంబంధించిన ఆకరాలు చాలా కన్పిస్తున్నాయి. తెలుగు సాహిత్యంలో భారతీయ విద్యావ్యవస్థ ప్రతిఫలించిన తీరును గుర్తించడం ప్రస్తుత సదస్సు ఉద్దేశ్యం. పంచమ వేదమనదగిన మహాభారతంలో సైతం విద్యావ్యవస్థ ప్రతిఫలనాలు కన్పిస్తున్నాయి. సాహిత్యానికి విద్యా వ్యవస్థకూ ఉన్న సంబంధాన్ని గుర్తించడం ఆవశ్యకం. అందువలనే ఈ అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సుకు ప్రచురణల కేంద్రం రూపకల్పన చేసింది.

### సదస్సు లక్ష్యాలు:

1). భారతీయ విద్యావ్యవస్థ తెలుగు సాహిత్యంలో ప్రతిఫలించిన తీరును గుర్తించడం.

2). ప్రాచీన విద్యా వ్యవస్థ ప్రాధాన్యాన్ని గుర్తించడం.

3). ప్రయోజనాలను ఆవిష్కరించడం.

4). నాటి నేటి విద్యా విధానాలను తులనాత్మకంగా చర్చించడం.

5). ఉత్తమ విద్యా విలువలను గుర్తించి, అందించడం.

### పత్ర సమర్పణ అంశాలు:

1. ప్రాచీన సాహిత్యం
2. ఆధునిక కవిత్వం
3. నవల
4. కథానిక
5. నాటకం

## ద్రావిడ విశ్వవిద్యాలయం

శ్రీనివాసవనం, కుప్పం - 517 426

### సమోదు దరఖాస్తు

పేరు :

చిరునామా :

హోదా :

చరవాణి :

మెయిల్ ఐడి :

పత్ర సమర్పణ అంశం :

వసతి : అవసరం ఉంది / లేదు

సంతకం

సూచన: పత్రసమర్పకులు తమ పత్రాన్ని పేజ్‌మేకర్ ఎ4 సైజులో అను-ప్రియాంక ఫాంట్‌లో టైప్ చేసి తేది: 10.02.17 లోపు పత్ర సారాంశాన్ని, తేది: 15.02.17 లోపు పూర్తి పత్రాన్ని ఈ-మెయిల్: duksemInar2017@gmail.com చేయగలరు.

గమనిక: ప్రతి ఒక్కరి పత్రాల్లో ఈ-మెయిల్ ఐడి మెన్షన్ చెయ్యాలి. హార్డ్ & సాఫ్ట్ కాపీని పంపవలసిన చిరునామా

డా.డి.ఉదయ కుమారి
ఉప సంచాలకులు
ప్రచురణల కేంద్రం
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం - 517 426
చరవాణి: 9951322788

### సదస్సు నిర్వహణ కమిటీ:

ప్రధాన పోషకులు
**ఆచార్య ఇ.సత్యనారాయణ,** ఉపాధ్యక్షులు

పోషకులు
**ఆచార్య బి.తిరుపతిరావు,** కులసచివులు

అధ్యక్షులు
**ఆచార్య డి.వి.శ్రవణ్‌కుమార్**
సంచాలకులు, ప్రచురణల కేంద్రం

సదస్సు సంచాలకులు
**డా.డి.ఉదయ కుమారి**

కో-కన్వీనర్
**డా.డి.జ్యోతమ్మ**

సభ్యులు:
డా.వి.గోపాల్, సహాయ సంచాలకులు
డా.పి.మురళీకృష్ణారెడ్డి, సహాయ సంచాలకులు
శ్రీమతి. వి.కలైయరసి, సహాయ సంచాలకులు
శ్రీమతి ఎస్.హేమలత, సహాయ సంచాలకులు
డా.యం.హరికృష్ణ, ఎడిటోరియల్ అసిస్టెంట్
డా.జి.శైలమ్మ, ఎడిటోరియల్ అసిస్టెంట్
శ్రీ టి.వెంకటస్వామి, అసిస్టెంట్ ఎడిటర్
డా.మల్లేశప్ప, అసిస్టెంట్ ఎడిటర్

వేదిక: ఎమెనో హౌస్ ద్రావిడ విశ్వవిద్యాలయం
10-11, మార్చి, 2017

# ద్రావిడ విశ్వవిద్యాలయం

శ్రీనివాసవనం, కుప్పం - 517 426

## యు.జి.సి. జాతీయ సదస్సు

**అంశం :**

## వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం - భారతీయ విద్యావ్యవస్థ ప్రతిఫలనం

వేదిక: ఎమెనో హౌస్
10-11, మార్చి, 2017

ప్రచురణలు & విస్తరణ సేవల కేంద్రం
ద్రావిడ విశ్వవిద్యాలయం
శ్రీనివాసవనం, కుప్పం - 517 426